అనుమతి ఉంటేనే అడుగు పెట్టండి

- **డీపీహెచ్ కార్యాలయంలో ఆంక్షలు**

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఉద్యోగులు కేంద్ర ఆఫీస్‌కు రావడంపై ఆంక్షలు విధించారు. ఈ మేరకు డీపీహెచ్ రవీందర్‌నాయక్ సర్క్యులర్ జారీ చేశారు. ఉద్యోగులు మధ్యాహ్నం 3-4 గంటల మధ్యే రావాలని, అనుమతి తప్పనిసరి అని స్పష్టంచేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడగలరు.

ఇ-టెండరు ప్రకటన నం. Dy. CE/GS/SC /01&02/2024/OT, తేది: 10-01-2024

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 12-02-2024న 14.00 గంటల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం.01, ఇ-టెండరు నం. 01_GS_SC_24_OT, **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్ - కాజీపేట -బల్లార్షా - జమ్మికుంట - బీసుగిరి షరీఫ్ స్టేషన్ల మధ్య కి.మీ. 327/11-13 వద్ద LC నం. 23 స్థానంలో రెండు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (అప్రోచ్‌లతో పాటు) యొక్క ప్రతిపాదిత నిర్మాణం. **సుమారు టెండరు విలువ:** రూ. 352284112.13, **బయానా:** రూ. 1911400/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 18 నెలలు, **నెలల్లో నిర్వహణ కాలం:** 36 నెలలు.

క్ర.సం.02, ఇ-టెండరు నం. 02_GS_SC_24_OT, **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్ - కాజీపేట -బల్లార్షా - హసన్‌పర్తి - ఉప్పల్ స్టేషన్ల మధ్య కి.మీ. 344/18-20 వద్ద LC నం. 12 స్థానంలో రెండు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (అప్రోచ్‌లతో పాటు) యొక్క ప్రతిపాదిత నిర్మాణం. **సుమారు టెండరు విలువ:** రూ. 354737948.55, **బయానా:** రూ. 1923700/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 18 నెలలు, **నెలల్లో నిర్వహణ కాలం:** 36 నెలలు.

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు ఎటువంటి మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు.
2. కాగోరు టెండరుదారులు అందరు ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే బయానాను చెల్లించాలని కోరబడుచున్నారు.
3. ఎటువంటి కారణం తెలుపకుండా టెండరు రద్దు చేసే హక్కు రైల్వే వారికి కలదు.
4. కాగోరు టెండరుదారులు అందరు GSTIN గుర్తింపు నం.లు పొంది, తమ ఆఫరుతో దాఖలు చేయాలని కోరబడుచున్నారు.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ గతిశక్తి/ సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నం. Dy. CE/GS/SC /03/2024/OT, తేది: 10-01-2024

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 12-02-2024న 14.00 గంటల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం.01, ఇ-టెండరు నం. 03_GS_SC_24_OT, **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్/ గతిశక్తి యూనిట్: అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద భద్రాచలం రోడ్, మహబూబాబాద్, మధిర, జనగాం, జహీరాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, యాదాద్రి (అనగా 08 నం.లు) వద్ద ర్యాంప్‌తో 12M వెడల్పు FOB ఏర్పాటుచేయుట. **సుమారు టెండరు విలువ:** రూ. 774976689.39, **బయానా:** రూ. 4024900/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 10 నెలలు, **నెలల్లో నిర్వహణ కాలం:** 36 నెలలు.

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు ఎటువంటి మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు.
2. కాగోరు టెండరుదారులు అందరు ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే బయానాను చెల్లించాలని కోరబడుచున్నారు.
3. ఎటువంటి కారణం తెలుపకుండా టెండరు రద్దు చేసే హక్కు రైల్వే వారికి కలదు.
4. కాగోరు టెండరుదారులు అందరు GSTIN గుర్తింపు నం.లు పొంది, తమ ఆఫరుతో దాఖలు చేయాలని కోరబడుచున్నారు.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ గతిశక్తి/ సికింద్రాబాద్

టెండరు ప్రకటన నం. LGD/L/15/ 2023-24/OT తేది: 11-01-2024

టెండరు నం. LGD/L/15/2023-24/OT-E-Tender-ముగింపు తేది: 31-01-2024న 15.00 గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న Dy. DEE/LGDS వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే తమ ఒరిజినల్ /రివైజ్డ్ బిడ్లను దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

కాంట్రాక్టర్లు బయానా (బిడ్ సెక్యూరిటీ) నిమిత్తం ఈ టెండరుకు సంబంధించి ఇ-పేమెంట్ గేట్‌వే ద్వారా నగదులో గానీ లేదా భారతదేశంలోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా దాఖలు చేయుట లేదా టెండరు డాక్యుమెంట్లలో తెలిపిన విధంగా చెల్లింపులు చేయుటకు అనుమతించ బడతారు. బ్యాంక్ గ్యారంటీ బాండ్ అనుబంధం-V ప్రకారం ఉండాలి మరియు బిడ్ చెల్లుబాటు గడువు దాటి 90 రోజుల కాల వ్యవధి కొరకు చెల్లుబాటులో ఉండాలి. ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీ బిడ్స్ దాఖలు గడువు 5 పని రోజులలోగా టెండరు డాక్యుమెంట్‌లో సూచించిన ప్రకారం నామినేట్ చేయబడిన అధికారికి స్వయంగా అందజేయాలి. ఇ-టెండరింగ్ పోర్టల్ (IREPS)లో బిడ్‌తో బి.జి. స్కాన్ చేసిన కాపీ దాఖలు చేయనట్లయితే మరియు/ లేదా నిర్దిష్ట కాల వ్యవధిలోగా ఒరిజినల్ బి.జి. దాఖలు చేయనట్లయితే బిడ్ వెంటనే తిరస్కరణకు దారి తీస్తుంది.

క్ర.సం. 1 టెండరు నంబర్: LGD/L/15/2023-24/OT. **పని వివరణ:** CWS/LGD, STC/SC, EWS/LGD, S&T/MFT, FBWP/MLY & RBK/ YG వద్ద IFD ప్యానల్స్ సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయుటకు మరియు సబ్-స్టేషన్ల నుండి మీటర్ల కొరకు CRIS IR NIYANTRAC సర్వర్‌కు దానిని ఇంటిగ్రేట్ చేయుట. **ప్రకటిత విలువ:** రూ. 31,09,111/- (ముప్పై ఒక్క లక్షల తొమ్మిది వేల నూట పదకొండు రూపాయలు మాత్రమే), **బిడ్ సెక్యూరిటీ:** రూ.62,200/-, **పూర్తిచేయు కాలం:** అంగీకార పత్రం జారీ తేదీ నుండి 06 నెలలు, **ముగింపు తేది:** 31-01-2024న 15.00 గంటలకు.

1. వెబ్‌సైట్ వివరాలు: **www.ireps.gov.in**

టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ప్రదేశం: డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్

A0043

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

పెండింగ్ చలాన్లు ఇంకా 2 కోట్లు

- **ఇప్పటివరకు 1.05 కోట్ల చలాన్లు మాత్రమే క్లియర్**
- **చలాన్లను చెల్లించేందుకు వాహనదారుల అనాసక్తి**
- **31 వరకు చలాన్ల రాయితీ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు**

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్రప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇచ్చినా.. పెండింగ్ చలాన్లను చెల్లించేందుకు వాహనదారులు సుముఖంగా లేరని తెలుస్తున్నది. మొత్తం 3.56 కోట్ల పెండింగ్ చలాన్లు ఉండగా.. డిసెంబర్ 26 నుంచి జనవరి 10 వరకు 1.05 కోట్ల చలాన్లు మాత్రమే క్లియర్ అయ్యాయి. ఈ 16 రోజుల్లోనే పెండింగ్ చలాన్ల ద్వారా రూ.113 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. ఆటోలు, బైక్‌లకు 80 శాతం, ఆర్టీసీ బస్‌లకు 90 శాతం, ఇతర వాహనాలకు 60% ప్రభుత్వం రాయితీ ప్రకటించింది. భారీ స్థాయిలో రాయితీలు కల్పించినందున తామిచ్చిన గడువులోపే అన్నీ చలాన్లు క్లియర్ అవుతాయని ప్రభుత్వం భావించింది. అయినా ఇంకా సుమారు 2 కోట్ల చలాన్లు పెండింగ్‌లో ఉండటంతో రాయితీని ఈ నెల 31 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులిచ్చింది. వాహనదారులు మీసేవ, ఈ-సేవ, టీ వ్యాలెట్, పేటీఎం, టీఎస్ ఆన్‌లైన్లు, మొబైల్‌లలో లింక్ ఓపెన్ చేసి చెల్లించవచ్చని తెలిపింది. ఈ చెల్లింపుల్లో ఇబ్బందులొస్తే 040-27852721, 2785 2772 నంబర్లకు కాల్, 8712661 690 నంబర్‌కు వాట్సాప్ చేయాలని ట్రాఫిక్ ఉన్నతాధికారులు సూచించారు.

పీసీబీ సభ్యకార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రసాద్ బాధ్యతలు

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) సభ్య కార్యదర్శిగా డాక్టర్ జ్యోతి బుద్ధప్రసాద్ గురువారం సనత్‌నగర్‌లోని ప్రధానకార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కాలుష్య నియంత్రణకు కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పారిశ్రామిక ఉత్పత్తి, పర్యావరణ సమతుల్యతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా, ఇప్పటివరకు పీసీబీ సభ్యకార్యదర్శిగా పనిచేసిన ఎస్ కృష్ణ ఆదిత్యను సత్కరించి, వీడ్కోలు పలికారు.

'సమగ్ర శిక్ష' ఉద్యోగులకు వేతనాలివ్వండి

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): పాఠశాల విద్య సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న 22,500 మంది ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ రాజభాను చంద్రప్రకాశ్, ప్రధానకార్యదర్శి ఆర్ రాజ గంగారెడ్డి, కోశాధికారి బీ తుకారాం డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఉద్యోగులకు నవంబర్, డిసెంబర్ నెలల వేతనాలు ఇవ్వలేదని తెలిపారు. సంక్రాంతిలోపే ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఉద్యోగులు పండుగకు పస్తులు ఉండాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపకారవేతనాల దరఖాస్తు గడువు పెంపు

హైదరాబాద్, జనవరి11 (నమస్తే తెలంగాణ): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తు గడువును 31వరకు పెంచినట్టు విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. రెన్యువల్‌కు, స్కాలర్‌షిప్‌లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

84 మందిని స్వరాష్ట్రానికి రప్పించండి

ప్రభుత్వానికి టీఎన్జీవో కేంద్ర సంఘం వినతి

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): ఏపీలో పని చేస్తున్న మిగిలిన 84 మంది తెలంగాణ ఉద్యోగులను తిరిగి స్వరాష్ట్రానికి తీసుకురావాలని టీఎన్జీవోల కేంద్ర సంఘం విజ్ఞప్తి చేసింది. గురువారం ఈ మేరకు ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఉద్యోగుల విభజన సందర్భంగా 1,200 మందిని ఏపీకి కేటాయించగా, వారందరూ అక్కడ తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి 698 మంది క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగులను (ఐచ్ఛికం ఇచ్చినవారు) తీసుకొచ్చారని తెలిపారు.

వృద్ధ ఖైదీలను విడుదల చేయాలి

- **సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఐ లేఖ**

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ) : 60 ఏండ్లు పైబడిన వృద్ధ ఖైదీలను రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రికి కూనంనేని లేఖ రాశారు.

ఏలియన్ క్రాఫ్ట్‌ను దాచిపెట్టిన అమెరికా!

వాషింగ్టన్ : అమెరికా ప్రభుత్వం ఫుట్‌బాల్ ఫీల్డ్ పరిమాణంలో ఉన్న ఓ గుర్తు తెలియని ఎగిరే వస్తువు (యూఎఫ్ఓ)ను దాచిపెట్టిందని ఆ దేశానికి చెందిన మాజీ ఇంటెలిజెన్స్ అధికారి డేవిడ్ గ్రుష్ చెప్పారు. 12 మీటర్ల పొడవైన ఈ గ్రహాంతర వస్తువు సంవత్సరానికి దాదాపు 70 వేల ఇళ్లకు విద్యుత్తును అందజేయగలదని తెలిపారు. సీఐఏ, ఎఫ్‌బీఐ అధికారులు పాల్గొన్న రహస్య సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.

22న పీపీఏ సమావేశం

హైదరాబాద్, జనవరి11 (నమస్తే తెలంగాణ): పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సమావేశం ఈ నెల 22న నిర్వహించనున్నారు. ఈ మేరకు పీపీఏ తెలంగాణకు సమాచారం అందించింది. సమావేశంలో చర్చించనున్న అంశాలను ఇప్పటికీ వెల్లడించలేదు. త్వరలోనే ప్రకటిస్తామని తెలిపింది.

మణిపూర్ రోడ్లపై ముడి చమురు ప్రవాహం

- **ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని విద్యుత్తు కేంద్రం నుంచి లీక్**
- **పలుచోట్ల చెలరేగిన మంటలు**
- **భయాందోళనకు గురైన ప్రజలు**

ఇంఫాల్, జనవరి 11: మణిపూర్ రోడ్లపై ముడిచమురు పెద్ద ఎత్తున ప్రవహించింది. ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని విద్యుత్తు కేంద్రం నుంచి ముడిచమురు పెద్ద ఎత్తున లీక్ అయింది. లీమఖోంగ్ పవర్‌స్టేషన్ నుంచి బుధవారం రాత్రి ఈ లీక్ మొదలైంది. గురువారం కాంటోసబల్, సెక్మాయివంటి గ్రామాల మీదుగా చమురు ఎగజిమ్ముతూ ఏరులై పారింది. ఈ ప్రవాహాలు ఇంఫాల్ నదిలోకి కలిశాయి. పెద్ద ఎత్తున ముడిచమురు లీక్ కావడంతో సీఎంవో కార్యాలయం స్పందించింది. తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని, తాగునీటి, ఇతర వనరులు దెబ్బతినకుండా నివారణ చర్యలు తీసుకోవాలని యంత్రాంగాన్ని ఆదేశించింది. యంత్రాలను, సిబ్బంది వినియోగించి లీక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈ లీక్ ఘటనలో ఎవరైనా అగంతకుల ప్రమేయం ఉన్నదా? లేదా ప్రమాద శాత్తు జరిగిందా? అనే కోణంలోనూ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. ముడిచమురు కారణంగా పలు చోట్ల మంటలు రేగాయి. ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

మణిపూర్‌లో మళ్లీ హింస.. నలుగురు గ్రామస్తుల హత్య

మణిపూర్‌లో మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మిలిటెంట్లుగా అనుమానిస్తున్న కొందరు నలుగురు గ్రామస్తులను అపహరించి హతమార్చిన ఘటన చురచందాపూర్, బిష్ణుపూర్ జిల్లాల మధ్య చోటుచేసుకుంది. మృతులలో తండ్రీ, కొడుకుతో పాటు మరో ఇద్దరు ఉన్నారు. ఇంఫాల్‌కు 45 కిలోమీటర్ల దూరంలోని బిష్ణుపూర్‌లోని అకసాయ్ గ్రామానికి చెందిన నలుగురు వంట చెరకు కోసం సమీపంలోని అడవికి వెళ్లారు. అయితే వారిని మిలిటెంట్లుగా భావిస్తున్న కొందరు అడ్డగించి అపహరించారు. తర్వాత వారిని చిత్రహింసలు పెట్టి హతమార్చినట్టు బాధిత కుటుంబాల సభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, హంతకుల కోసం భద్రతా దళాలు గాలిస్తున్నట్టు పోలీసులు చెప్పారు. కాగా కొండ ప్రాంత జిల్లాగా ఉన్న చురచందాపూర్‌లో కుకీల ప్రాబల్యం అధికంగా ఉండగా, అక్కడికి 35 కిలోమీటర్ల దూరంలోని బిష్ణుపూర్ జిల్లాలో మైతీల ఆధిపత్యం ఉండటంతో ఈ ప్రాంతాల్లో తరచూ గొడవలు జరుగుతుంటాయి.

ఆయిల్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్న ఇరాన్

మిడిల్ ఈస్ట్ సముద్రమార్గంలో ఉద్రిక్తత

దుబాయ్, జనవరి 11: ఇరాన్-అమెరికా సంక్షోభానికి కేంద్రంగా ఉన్న ఒక చమురు ట్యాంకర్‌ను ఇరాన్ నావికా దళం స్వాధీనం చేసుకుంది. కొన్ని నెలల క్రితం టెహ్రాన్ అణు కార్యక్రమం నేపథ్యంలో విధించిన ఆంక్షల పేరుతో ఇరాన్‌కు చెందిన ఆయిల్ ట్యాంకర్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు ఇరాన్ చర్యతో మధ్య ప్రాచ్య సముద్ర మార్గంలో ఉద్రిక్త పరిస్థితులు మరింత పెరిగాయి. అంతకుముందు ఈ నౌకను సూయజ్ రజన్‌గా పిలిచే వారు. 2021లో ప్రారంభమై ఏడాది పాటు కొనసాగిన ఈ వివాదంలో అప్పట్లో అందులో ఉన్న మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ క్రూడ్‌ను అమెరికాకు చెందిన జస్టిస్ శాఖ స్వాధీనం చేసుకుంది. ఇరాన్ ప్రోత్సాహంతో యెమెన్ నుంచి హౌతీలు ఎర్రసముద్రంలోని నౌకలపై డ్రోన్‌లు, క్షిపణులతో దాడులకు దిగుతున్న విషయం తెలిసిందే. కాగా, ఇరాన్ నేతృత్వంలో నడిచే టెలివిజన్ కూడా గురువారం నాడు నౌక స్వాధీనం చేసుకున్న విషయాన్ని నిర్ధారించింది.

ఇజ్రాయెల్ ది మారణహోమం

- **ఐసీజేలో దక్షిణాఫ్రికా వాదనలు**

ది హేగ్: గాజాలో పాలస్తీనీయులపై ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతున్నదని దక్షిణాఫ్రికా తీవ్ర ఆరోపణలు చేసింది. వెంటనే సైనిక చర్యను నిలిపివేసేలా ఇజ్రాయెల్‌ను ఆదేశించాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని (ఐసీజే) అభ్యర్థించింది. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధనేరాలకు పాల్పడుతున్నదని దక్షిణాఫ్రికా చేసిన ఫిర్యాదుపై గురువారం ఐసీజేలో విచారణ మొదలైంది. దక్షిణాఫ్రికా తన వాదనలను వినిపించింది.

టీనేజర్ల నిజమైన ప్రేమను నియంత్రించలేం: హైకోర్టు

న్యూఢిల్లీ: యవ్వనంలో ఉన్నవారిలో చిగురించే నిజమైన ప్రేమను చట్టాల కాఠిన్యంతో కానీ, పోలీసు చర్యలతో కానీ నియంత్రించలేమని ఢిల్లీ హైకోర్టు తెలిపింది. యువతీ యువకులు ప్రేమించుకుని, పెళ్లి చేసుకుని, ప్రశాంతంగా, చట్టబద్ధంగా జీవిస్తున్నపుడు, వారు పెళ్లి చేసుకునే సమయానికి వారిలో ఒకరు లేదా ఇద్దరూ మైనర్లు అయినా, మేజర్ అయ్యే వయసుకు సమీపంలో ఉన్నా, వారిపై రాజ్యం లేదా పోలీసులకు సమర్థించే ప్రయత్నం చేయడం ఎలా? అనే సందిగ్ధత అనేక సార్లు కోర్టులకు ఎర్పడుతుందని తెలిపింది. యువకుడు మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసినట్లు 2015లో నమోదైన కేసును కొట్టివేసింది. వీరిద్దరూ ఇంటి నుంచి వెళ్లిపోయిన తర్వాత ముస్లిం పద్ధతిలో పెళ్లి చేసుకుని, ఇద్దరు ఆడ పిల్లలకు జన్మనిచ్చి, ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపింది.

ముంబై పేలుళ్ల సూత్రధారి భుట్టావి మృతి

న్యూయార్క్, జనవరి 11: ముంబై పేలుళ్ల (2008 నవంబర్ నాటి) సూత్రధారి, తీవ్రవాద సంస్థ 'లష్కరే తోయిబా' (ఎల్ఇటీ) వ్యవస్థాపకుల్లో ఒకడైన హఫీజ్ అబ్దుల్ సలాం భుట్టావి మరణించాడని ఐక్యరాజ్యసమితి (ఐరాస) తాజాగా ప్రకటించింది. భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ హఫీజ్ సయీద్‌కు భుట్టావీ డిప్యూటీగా వ్యవహరించాడని పేర్కొన్నది. భుట్టావి మృతిని ధ్రువీకరిస్తూ గురువారం ప్రకటన విడుదలైంది. 2023 మే 29న పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో భుట్టావి గుండెపోటుతో మరణించాడని ఐరాస పేర్కొన్నది.

కాల్పుల విరమణ ప్రసక్తే లేదు: ఉక్రెయిన్

న్యూఢిల్లీ: రష్యాతో దాదాపు రెండేండ్ల నుంచి జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ ప్రసక్తే లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గురువారం చెప్పారు. ఒకవేళ కాల్పుల విరమణను ప్రకటిస్తే, ఆ సమయాన్ని రష్యా తన ఆయుధాలను మరింత పెంచుకోవడానికి వినియోగిస్తుందని, ఆ తర్వాత తమను అణచివేస్తుందని చెప్పారు. యుద్ధ క్షేత్రంలో కాస్త విరామం ఇవ్వడం వల్ల యుద్ధానికి విరామంగా మారబోదన్నారు. ఎస్టోనియా పర్యటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2022 ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి పరిమితమైన కాల్పుల విరమణ ప్రకటించాలనే ప్రతిపాదనలు వస్తూనే ఉన్నాయన్నారు. రష్యా కు ఆర్టిలరీ షెల్స్, క్షిపణులు ఉత్తర కొరియా నుంచి వస్తుండగా, డ్రోన్లు ఇరాన్ నుంచి వస్తున్నాయన్నారు.

PVR INOX: CYBERABAD INORBIT MALL - CYBERABAD | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI

Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

AMB CINEMAS GACHHIBOWLI

PRASADS MULTIPLEX NTR GARDENS

MIRAJ CINEMAS: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI

ASIAN: CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | M CUBE MALL - ATTAPUR | MUKTA CINEMAS A2 MJR CINEMAS - NARAPALLI

MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | AAA CINEMAS AMEERPET | TIVOLI SECUNDERABAD

MOVIE MAX: AMR MALL - MOULALI

PVR S2 CINEMAS {Warangal} | ASIAN SRIDEVI {Hanamkonda, Warangal} | ASIAN USHA PRASAD {Nizamabad} | PVR VENU MALL {Nizamabad} | MUKTA A2 CINEMAS SRINIVASA {Karimnagar} | PVR CINEMAS {Armoor}.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల


SRINIVASAA SILVER SCREEN
PAVAN KUMAR PRESENTS
నా సామిరంగ
SRINIVASAA CHITTURI
VIJAY BINNI
MM KEERAVAANI
Junglee
దేవి
70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవిఆర్ - ఎర్రమంజి